క్లుప్తంగా

వేరుశనగ విత్తనాల పంపిణీ


వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

హొళగుంద: ఎల్లార్తి ఆర్బీకేలో శనివారం ఆ గ్రామ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ జరిగింది. విత్తనాల కోసం కృషి యాప్‌లో రిజిష్టర్ చేసుకున్న రైతులకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో వీఏఏ రాజునాయక్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్కే గిరి, రంగస్వామి 80 బస్తాల విత్తనాలను పంపిణీ చేశారు. క్వింటా వేరుశనగ బయట మార్కెట్‌లో రూ.9,300 ఉండగా 40 శాతం సబ్సిడీ పోను రూ.5,580కు అందజేస్తున్నామని వీఏఏ తెలిపారు. ఒక రైతుకు అర ఎకర ఉంటే బస్తా, ఎకరాలోపుంటే 2 బస్తాలు, ఎకరా పై ఉంటే మూడు బస్తాలు (బస్తా 30 కేజీలు ప్రకారంగా) వరకు ఇస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఆర్బీకేలో రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు.

ఎల్లార్తిలో పారిశుద్ధ్య పనులు

హొళగుంద: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలకు వచ్చే భక్తులకు, స్థానికులకు ఇబ్బందికరంగా ఉన్న చెత్తచెదారం తొలగింపు పనులు శనివారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో ట్రాక్టరు పెట్టి దర్గాల పరిసరాల్లో, ఇతర ప్రాంతాల్లో చెత్తచెదారాన్ని, మురుగునీరు తొలగించారు. అదేవిధంగా ప్రధాన రోడ్లలో ముళ్ల కంపల తొలగింపు పనులు చేపట్టారు.

నీటి సమస్య పరిష్కారం

తుగ్గలి : మూడు రోజుల క్రితం పగిడిరాయిలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో పార్టీ నాయకులు, హెచ్ఎం పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యతో నాడు–నేడు పనులకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే శనివారం బోరు వేయించారు. బోరులో రెండించుల దాకా నీళ్లు పడ్డాయని వారు తెలిపారు.

హంపీ పీఠాధిపతికి తులాభారం


తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం

చిప్పగిరి: మండలంలోని గుమ్మనూరు గ్రామంలో శనివారం హంపీ పీఠాధిపతి విద్యానంద భారతి పర్యటించారు. ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతికి రూ.5, 2, 1 నాణేల తో తులాభారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీధర్, బాలాజీ, చైతన్య, రాజన్న తదితులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం విరిగిపడి మహిళకు గాయాలు

నందవరం : మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి మహిళ లలితకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. శనివారం గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ పక్కన ఉన్న కాలనీలో నాగిశేషిరెడ్డి ఇంటి వద్ద పాత విద్యుత్ స్తంభం ఉంది. దాని తొలగించాలనే ఉద్దేశంతో మూడు రోజుల క్రితం కొత్త విద్యుత్ స్తంభాన్ని పాతారు. అనంతరం విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. ఇంటి ముందు ఉన్న పాత విద్యుత్ స్తంభం విరిగి తీగలపై పడటంతో కొత్త స్తంభం విరిగి అక్కడే ఉన్న లలిత తలపై పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిక్షించి మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

వెల్దుర్తి: ఈనెల 6న గుండెపోటుతో మరణించిన పాత్రికేయుడు నాగయ్య కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పరామర్శించారు. భార్య రేణుక, కుమారుడు రమేశ్‌లకు ధైర్యం చెప్పారు. తానున్నానన్న భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించారు. కృష్ణగిరి ఎంపీపీ వెంకట్రామిరెడ్డి,బొమ్మన రవిరెడ్డి ఉన్నారు.

108 వాహనం ప్రారంభం

గోనెగండ్ల : స్థానికప్రభుత్వ ఆస్పత్రికి ప్రభుత్వం నూతనంగా 108 అంబులెన్స్‌ను కేటాయించింది. శనివారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, సింగిల్ విండో అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కాశీరెడ్డి, భాస్కర్ రెడ్డి వైద్య సిబ్బందితో వాహనాన్ని ప్రారంభించారు.

వ్యక్తిపై దాడి

కృష్ణగిరి: మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామానికి చెందిన సూరిబాబుపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి ఇదే గ్రామంలోని రాముల దేవాలయం సమీపంలోని కట్ట మీద కూర్చుని ఉన్న బోగోలు పురుషోత్తంపై ఇదే సమయంలో సూరిబాబు మద్యం సేవించి కట్టెతో దాడి చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతు బాంధవుడు..రాజశేఖరుడు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం
- ఘనంగా వైఎస్సార్ జయంతి


కురువళ్లిలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం


హాలహర్విలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం


దేవనకొండలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు

ఆలూరు రూరల్: దివంగత మహానేత, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మహానేత వైఎస్సార్ 74 జయంతి సందర్భంగా ఆయన ఆలూరు మండలం కురువళ్లి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉచిత వ్యవసాయానికి కరెంటుపై మొదటి సంతకం చేసి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. పేదల కోసం ఆరోగ్య శ్రీ అనే పథకం ద్వారా ఉచితంగా కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేయించారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఉచిత బీమా, పగటిపూట 9 గంటల ఉచిత కరెంట్, రైతు భరోసా నగదు అందిస్తున్నారన్నారు. గుమ్మనూరు నారాయణ స్వామి, మండల కన్వీనర్ వీరేష్ కో–కన్వీనర్ హనుమయ్య, మాజీ జెడ్పీటీసీ రాంభీం నాయుడు, నాయకులు జే.వీరేష్, శేకన్న, మచ్చన్న, మల్లయ్య తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని మొలగవల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్న ఈరన్న, వైస్ ఎంపీపీ శ్రీరాములు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

ఆలూరు: జనహృదయ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలుగు ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ హెచ్. ఉలిగమ్మ ఆధ్వర్యంలో మెయిన్ బజార్‌లో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కో–ఆర్డినేటర్ నారాయణస్వామి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బజారప్ప, ఎంపీపీ నెట్టకంటమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడు

చిప్పగిరి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా పాలన సాగిస్తున్నారని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. శనివారం వైఎస్సార్ 74 జయంతి సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరిలో వైఎస్సార్ చిత్రపటానికి పాలాభికం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో, గ్రామంలోని వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే జెడ్పీటీసీ విరుపాక్షి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలొ మండల కన్వీనర్ రంఘుస్వామి, సర్పంచ్ గోవిందరాజులు, నాయకులు శ్రీధర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

హొళగుంద: హొళగుంద మండలంలో రైతు దినోత్సవ వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు ఈశ్వర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రైతులను సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు ఈశా, సింగిల్ విండో చైర్మన్ మల్లికార్జున, ఎంపీటీసీ మల్లికార్జున, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరిలో వైఎస్సార్ జయంతి

ఆస్పరి: మండలంలోని ఆస్పరి, బిల్లేకల్లు గ్రామాలలోవైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు, సచివాలయం సిబ్బంది వైఎస్సార్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పరి ఆర్‌బీకే వద్ద మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ, జెడ్పీటీసీ దొరబాబు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన, సీఈఓ ఆశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆధ్వర్యంలో ..

దేవనకొండ : మండలకేంద్రమైన దేవనకొండలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఆస్పరి మాజీ జెడ్పీటీసీ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

దేవనకొండ : మండలకేంద్రమైన దేవనకొండలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జెడ్పీటీసీ రామకృష్ణ, మండలాధ్యక్షులు మల్లికార్జున, దివాకర్‌నాయుడు, ప్రేమనాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, జుబేర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెర్నెకల్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు, శ్రీశైలం అసెంబ్లీ పరిశీలకులు తెర్నెకల్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను చేపట్టారు. అనంతరం ఉచిత వైద్యశిబిరాన్ని మెడికవర్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ వై.మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్, నాయకులు ఈరన్న, రాఘవేంద్ర, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


చిప్పగిరిలో వైఎస్సార్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్


హొళగుందలో కేక్ తినిపిస్తున్న గుమ్మనూరు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆస్పరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


దేవనకొండలో ఉచిత వైద్యశిబిరంలో రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్


పత్తికొండలో కేక్‌కట్ చేసి తినిపించుకుంటున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ


కృష్ణగిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పత్తికొండటౌన్: దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా కొలువై ఉన్నాడని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను శనివారం పత్తికొండ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోస్టాఫీసు ఎదురుగా ఉన్న మహానేత విగ్రహానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పూలమాల వేసి, నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జలయజ్ఞంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాల అమలుతో పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచారని కొనియాడారు. దివంగత మహానేత వైఎస్సార్ అడుగుజాడల్లోనే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నాడన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ముదీపిక, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టరు టీఎండీ హుసేన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకురాలు, మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ ఆధ్వర్యంలో స్థానిక హోసూరురోడ్డులోని వృద్ధాశ్రమంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పత్తికొండ సర్పంచ్ కొమ్ముదీపిక, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరంగడు, కొమ్మునెట్టికల్లు తదితరులు పాల్గొన్నారు.

పోచిమిరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పత్తికొండలో పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక చక్రాళ్లరోడ్డు టర్నింగ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కేక్ కట్‌చేసి చిన్నారులకు, రైతులకు అందించారు. అనంతరం ఉచిత కుట్టుశిక్షణ కేంద్రంలో టైలరింగ్ నేర్చుకున్న 35మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. హోసూరు రోడ్డులోని శారదా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అనిత, సరోజినీదేవి, లక్ష్మిదేవి, వార్డుసభ్యులు బోడా సావిత్రి, లైట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మద్దికెర : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో వైఎస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం రూ.23.50 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఎంపీపీ అనితాయాదవ్, జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గంపల వెంకటేశులు, సర్పంచ్ బురుజుల విజయుడు , మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, వైస్ ఎంపీపీ మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు నివాళి

వెల్దుర్తి: వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని శనివారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, బ్రహ్మగుండం దేవస్థానం కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్‌నాయుడు, పత్తికొండ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గట్టు ఆరిఫ్ స్థానిక పాతబస్టాండులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తుగ్గలి: మండలంలోని జీ.ఎర్రగుడిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్, జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, తుగ్గలిలో మాజీ ఎమ్మెల్యే దివంగత తమ్మారెడ్డి తనయుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రాతనలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, సర్పంచ్ రాచప్ప, కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

కృష్ణగిరిలో..

కృష్ణగిరి: మండల కేంద్రమైన కృష్ణగిరిలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మాధవరావు, యూత్ కన్వీనర్ లక్ష్మీకాంతరెడ్డి, మండల కో–ఆప్షన్ మెంబర్ నక్కషాలు పాల్గొన్నారు.


మద్దికెరలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ


వెల్దుర్తిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు


తుగ్గలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుల నివాళి

జన హృదయ నేత వైఎస్సార్


ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఎర్రకోట జగన్, చైర్మన్ రఘు

ఎమ్మిగనూరుటౌన్: పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘుతో కలిసి పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సోమప్ప సర్కిల్‌లో మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్సార్ పేద,బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అందులో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బుట్టారంగయ్య, ఎంపీపీ కేశన్న, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, టౌన్‌బ్యాంక్, కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్లు యుకె రాజశేఖర్, షబ్బీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ సర్కిల్ చేరుకొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ బీఎస్ నాగరాజు, మాజీ కౌన్సిలర్‌లు బుడ్డప్ప, ఇక్బాల్, టౌన్‌బ్యాంక్ మాజీ డైరెక్టర్ మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కందనాతి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్, బొడ్డన్నలతో పాటు పలువురు నాయకులు వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీలో కౌన్సిలర్ బజారి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్ల, హెచ్. కైరవాడిలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బందేనవాజ్, అలువాల ప్రమోద్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, సింగిల్‌విండో అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కాశీరెడ్డి, భాస్కర్ రెడ్డి, కన్వీనర్ దొరబాబులు వేరువేరుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థాని క ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాయకులు గోవింద్, నాయుడు, డాక్టర్ శివరాం, కొలుట్లయ్యస్వామి, ఉమాదనంద రెడ్డి పాల్గొన్నారు.

నందవరం : ఊరూవాడల మహానేత రాజన్న జయంతి సంబరాలు అంబరాన్నాంటాయి. మండల కేంద్రం నందవరంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఆవరణలో మహానేత చిత్రపటానికి పూలమాలు వేసి, నారీకేళం సమర్పించి అంజలి ఘటించారు. అలాగే హాలహర్వి గ్రామంలో మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు, పుష్పాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో హాలహర్వి గ్రామ సర్పంచ్ మునెమ్మ, గ్రామ నాయకులు సావిత్రమ్మ, హాజరత్ బిలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మిగనూరులో ర్యాలీగా వెళ్తున్న వై రుద్రగౌడ్, గోనెగండ్లలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు, నందవరంలో కేక్ కట్ చేసి తీనిపించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు , కందనాతిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గురజాల క్షేత్రంలో డీఎస్పీ

నందవరం : దక్షిణ కాశిగా పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం గురజాల శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రాన్ని శనివారం ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామాంజనేయులు దంపతులు దర్శించుకున్నారు. డీఎస్పీని ఆలయ మర్యాదలతో ట్రస్టు బోర్డు చైర్మన్ నరసింహులు ఆహ్వానం పలికారు. అనంతరం వారు రామలింగేశ్వర స్వామికి, పార్వతి దేవికి జలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన వంటి విశిష్ట పూజలు గావించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ డీఎస్పీని శాలువ, పూలమాలతో సన్మానించారు. పూజారి హంపేష్‌స్వామి స్వామి వార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు

ఎమ్మిగనూరు టౌన్: శ్రీహరి కోటలో ఈనెల 14న ఇస్రో ప్రయోగించనున్న చంద్రాయన్– 3 లాంచింగ్ వీక్షణకు ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో నుంచి విద్యార్థులు, ప్రజల కోసం అద్దె ప్రతిపాదికన ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుతున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్ శనివారం తెలిపారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. ఆసక్తి గలవారు అడ్వాన్స్ కట్టి బుక్ చేసుకోవచ్చాన్నారు. అదేవిధంగా ఈనెల 31న అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు రూ.2200ల ప్రకారం టికెట్ ప్రతిపాదికన బస్సు నడపనున్నామని తెలిపారు.

బోరు నీటి విషయంలో అన్నదమ్ముల ఘర్షణ

కృష్ణగిరి: మండల పరిధిలోని చుంచుఎర్రగుడి గ్రామానికి చెందిన నాగమద్దయ్య, రామకృష్ణ, బాలమద్దయ్యతోపాటు మరో ఇద్దరు కలిసి ఐదుగురు అన్నదమ్ములు. వీరి పొలంలో ఉన్న బోరు నుంచి నీటిని పెట్టుకునే విషయంలో శనివారం తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. దీంతో ఒకరిపై ఒకరు కట్టెలతో దాడులు చేసుకోగా నలుగురి గాయాలయ్యాయి. పక్క పొలాల్లో ఉన్న రైతులు గుర్తించి వెంటనే గ్రామస్తులు సమాచారం ఇవ్వగా వారు గాయపడిన వారిని డోన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి విచారణ చేపట్టారు.

టీడీపీ నేతల కుయుక్తులు చెల్లవు

ఆలూరు/హాలహర్వి: టీడీపీ నేతల కుయుక్తులు ప్రజల ముందు చెల్లవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో మండల కన్వీనర్ బీమ ప్ప ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడు తూ.. గ్రామంలో ఇప్పటి వరకు రూ 2.50 కోట్ల పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ కో–ఆర్డినేటర్ నారాయణస్వామి, ఎంపీపీ నెట్టకంటమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప, వైఎస్ఎంపీపీ నగేష్, పక్కీరమ్మ తదితరులు ఉన్నారు.


లబ్ధిదారులకు పథకాల బక్‌లెట్ అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం